TELANGANA SHASANA SABHA

TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 117 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | గురువారం 03 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# ఈ నెల 10న ఏపీ కేబినెట్ భేటీ..

# కీలక అంశాలపై చర్చ..!



**అమరావతి / శాసనసభ :** ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి భారీ విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పలుమార్లు మంత్రివర్గ సమావేశం నిర్వహించింది. ఇందులో మెగా డీఎస్సీ, ఉచిత ఇసుక వంటి పథకాలకు ఆమోదం చెప్పడంతో పాటు అసెంబ్లీ సమావేశా ల్లో ప్రవేశ పెట్టి ప్రజలకు అందుబాటు లోకి తెచ్చారు. ఇదిలా ఉండగా ఈ నెల 10వ తేదీన మరోసారి ఏపీ కేబినెట్ భేటీ కానున్నట్లు సమాచా రం. కాగా, ఈ కేబినెట్ సమావేశంలోనే ఉచితం గా మూడు సిలిండర్ల పంపిణీతో పాటు పీ-4 కార్యక్రమం అమలు వంటి అంశాలపై మంత్రి వర్గంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. అలాగే, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో చెత్తపై విధించిన పన్నును రద్దు చేసే అంశంపై కూడా ఏపీ మంత్రివర్గం సమావేశంలో ఆమోదం తెలపనుంది. అలాగే, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటుపై కూడా మంత్రి వర్గంలో చర్చించే అవకాశం ఉంది. వీటితో పాటుగా అమరావతి రాజధాని పున: నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేబినెట్ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# అవధూత దత్తపీఠంలో దత్తమండపం

## ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి



- అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్ష
- ఇదే ప్రాంతం నుంచి తెలంగాణ రాష్ట్రానికి సీఎంగా అయ్యే అవకాశం వచ్చిందన్న సీఎం
- ఈ క్షేత్రం ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్ష

**శాసనసభ / హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని దుండిగల్‌లో గల అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించానని, ఇక్కడి నుంచే తెలంగాణ రాష్ట్రానికి సీఎం అయ్యే అవకాశం వచ్చిందన్నారు. ఈ ఆశ్రమం బాగా అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకున్న గొప్ప నిర్ణయమన్నారు. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# ముదురుతున్న వివాదం...

## కొండా సురేఖకు లీగల్ నోటీసులు పంపిన కేటీఆర్

- హీరోయిన్లను ఉద్దేశిస్తూ కేటీఆర్ పై కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు
- తన గౌరవానికి భంగం కలిగించేలా సురేఖ అబద్ధాలు మాట్లాడారన్న కేటీఆర్
- క్షమాపణ చెప్పకపోతే పరువునష్టం దావా వేస్తానని హెచ్చరిక



**శాసనసభ / హైదరాబాద్ :** హీరోయిన్లను ఉద్దేశిస్తూ తనపై తీవ్ర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. తనకు ఏ మాత్రం సంబంధం లేని ఫోన్ ట్యాపింగ్ తో పాటు, ఇతర అంశాలపై కొండా సురేఖ అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన గౌరవానికి భంగం కలిగించేలా తప్పుడు ఆరోపణలు చేశారని మండిపడ్డారు. సాక్ష్యాలు లేకుండా అసత్యాలు మాట్లాడారని దుయ్యబట్టారు.

# ఢిల్లీలో రూ. 2 వేల కోట్ల విలువైన

# కొకైన్ సీజ్!

- అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టు
- 500 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్న ఢిల్లీ పోలీసులు
- నలుగురు నిందితుల అరెస్టు



**ఢిల్లీ / శాసనసభ :** దేశ రాజధాని నగరం ఢిల్లీలో భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం కలకలం సృష్టించింది. ఓ అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠా నుంచి ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 500 కిలోల కొకైన్‌ను ఢిల్లీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి నలుగురు నిందితులను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పక్కా సమాచారంతో పోలీస్ స్పెషల్ సెల్ బృందం దక్షిణ ఢిల్లీలో సోదాలు చేపట్టింది. ఈ తనిఖీల్లో నలుగురు వ్యక్తుల నుంచి 560 కిలోలకు పైగా కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్‌లో ఈ మాదక ద్రవ్యాల విలువ రూ. 2 వేల కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. కాగా, ఇటీవల ఢిల్లీ పోలీసులు ఇద్దరు ఆఫ్ఘనిస్థాన్ పౌరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 400 గ్రాముల హెరాయిన్, 160 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వారిద్దరిని విచారించగా.. భారీగా డ్రగ్స్ దందా నడిపిస్తున్న ఈ అంతర్జాతీయ డ్రగ్ స్మగ్లింగ్ ముఠా గుట్టు రట్టయిందని పోలీసులు తెలిపారు.

# గడియారం గుర్తుపై సుప్రీంకోర్టుకు శరద్ పవార్



**ఢిల్లీ / శాసనసభ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శరద్ పవార్ న్యాయ పోరాటానికి దిగారు. గడియారం గుర్తుపై సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గడియారం గుర్తుతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ సుప్రీంకోర్టుకు తెలియజేశారు. త్వరలో జరగబోయే మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో గడియారం గుర్తును అజిత్ పవార్ వర్గం వాడుకోకుండా నిరోధించాలని కోరుతూ పిటిషన్ వేశారు. పార్టీ గుర్తు గడియారంతో తమకు ఎంతో అనుబంధం ఉందని, ఎన్నికల ప్రక్రియలో నిష్పాక్షికత, స్పష్టత కోసం, ఓటర్లలో అయోమయం నెలకొనకుండా అజిత్ వర్గం కొత్త గుర్తు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ పిటిషన్‌లో కోరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లు గందరగోళానికి గురైన విషయాన్ని శరద్ పవార్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇదే గందరగోళం అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నెలకొనే అవకాశం ఉందన్నారు. ఓటర్లను మభ్యపెట్టే వారిని నిరోధించేందుకు అజిత్ పవార్ మరో గుర్తును ఎంపిక చేసుకోవాలని అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఆ పార్టీ సంప్రదాయ గుర్తు 'గడియారం'ను వారికే కేటాయించింది. త్వరలో ఎన్నికలు ఉన్నందును ఆ గుర్తును తమ పార్టీకే కేటాయించాలని శరద్ పవార్ న్యాయస్థానాన్ని కోరారు. దీనిపై ధర్మాసనం ఎలాంటి తీర్పును ఇస్తుందో వేచి చూడాలి.

# వినేష్ ఫోగట్ సంచలన వ్యాఖ్యలు..

# మోడీ ఫోన్ చేస్తే పట్టించుకోలేదని వ్యాఖ్య



**ఢిల్లీ / శాసనసభ :** భారత స్టార్ రెజ్లర్, కాంగ్రెస్ నేత వినేష్ ఫోగట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్‌లో అనర్హతకు గురైనప్పుడు ప్రధాని మోడీ నుంచి ఫోన్ కాల్ వస్తే మాట్లాడేందుకు నిరాకరించినట్లు తెలిపారు. ఒక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పారిస్ ఒలింపిక్స్‌లో 100 గ్రాముల బరువు కారణంగా వినేష్ ఫోగట్ అనర్హత వేటు పడింది. దీంతో ఆమెను ఓదార్చడానికి ప్రధాని మోడీ ఫోన్ నుంచి కాల్ వచ్చింది. అయితే తాను మాట్లాడటానికి నిరాకరించినట్లు వినేష్ తెలిపారు. తనకు నేరుగా మోడీ నుంచి ఫోన్ కాల్ రాలేదన్నారు. అక్కడ ఉన్న భారత అధికారులు తన దగ్గరకు వచ్చి మోడీ మాట్లాడాలనుకుంటున్నారని చెప్పారు. అందుకు సిద్ధంగానే ఉన్నానని.. కానీ అధికారులు మాత్రం షరతులు పెట్టారని చెప్పారు. తన బృందం నుంచి ఎవరూ మాట్లాడకూడదని.. ప్రధాని మోడీ నుంచి మాత్రం ఇద్దరు వ్యక్తులు సోషల్ మీడియా కోసం సంభాషణను రికార్డ్ చేస్తారని చెప్పారు. ఈ పరిణామం తనకు రుచించలేదన్నారు. అసలే నిష్క్రమణకు గురైన బాధతో ఉంటే.. తన భావోద్వేగాలను, కృషిని సోషల్ మీడియాలో ఎగతాళి చేసుకోవడానికి ఇష్టపడలేదని ఆమె చెప్పుకొచ్చారు. ఎలాంటి షరతులు లేకుండా ప్రధాని మోడీ నేరుగా ఫోన్ చేసి ఉంటే మాట్లాడేదాన్ని అని వివరించారు. అంతేకాకుండా తప్పకుండా అభినందించేదానిని అని పేర్కొన్నారు. నిజంగా అథ్లెట్ల గురించి శ్రద్ధ వహిస్తే రికార్డు చేయకుండా కాల్ చేసే ఉండేవారన్నారు. అప్పుడు తాను కృతజ్ఞత కలిగి ఉండేదాన్ని అని వివరించారు. "నాతో మాట్లాడితే గత రెండేళ్ళ గురించి అడుగుతానని పీఎం మోడీకి తెలిసి ఉండవచ్చు. బహుశా అందుకే నా వైపు నుంచి ఫోన్ మాట్లాడే బృందం ఉండకూడదని అధికారులు సూచించారు. ఇలా అయితే.. వారు మాట్లాడిన వీడియో వారికి అనుకూలంగా ఎడిట్ చేయడానికి అవకాశం ఉండదు. మామూలుగా మాట్లాడితే.. నేను ఒరిజినల్ కాల్‌ను బయటపెడతానని వారికి తెలుసు" అని వినేష్ ఫోగట్ అన్నారు. పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇంటికి చేరుకున్నాక ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం హర్యానాలోని జులానా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. అక్టోబర్ 5న పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం అక్టోబర్ 8న విడుదల కానున్నాయి.



# నా భర్తపై అపనింద వేస్తావా?

## కొండా సురేఖపై నాగార్జున భార్య అమల తీవ్ర ఆగ్రహం

**శాసనసభ / హైదరాబాద్ :** మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నటుడు అక్కినేని నాగార్జున భార్య అమల తీవ్రంగా స్పందించారు. నా భర్తపై అపనింద వేస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ట్వీట్ చేశారు. ఓ మంత్రి అయి ఉండి ఇంత దారుణంగా మాట్లాడటం, కల్పిత చెడు ఆరోపణలు చేయడం దారుణమని పేర్కొన్నారు. వారి రాజకీయ యుద్ధానికి లేదా ప్రయోజనాల కోసం మంచి మనుషులను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని రాసుకొచ్చారు. మేడమ్ మినిస్టర్, మీరు నిజాలు తెలుసుకోకుండా తన భర్తపై అపనిందలు వేశారని మండిపడ్డారు. తన భర్త గురించి తప్పుడు కథనాలు చెబుతున్న వ్యక్తులను నమ్ముతున్నారా? అని ప్రశ్నించారు. ఇది సిగ్గుచేటు అని పేర్కొన్నారు. రాజకీయ నేతలు ఇంతలా దిగజారి ప్రవర్తిస్తే మన దేశం ఏమవుతుంది? అని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ తర్వాత రాహుల్ గాంధీని ఉద్దేశించి అమల ట్వీట్‌లో పేర్కొన్నారు. రాహుల్ గాంధీ గారూ, మీరు మానవత్వం, మర్యాదలను నమ్మితే దయచేసి మీ రాజకీయ నాయకులను అదుపులో ఉంచుకోండని సూచించారు. మీ మంత్రి మా కుటుంబానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆమె చేసిన విషపూరిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. ఇలాంటి వారి నుంచి ఈ దేశపౌరులను రక్షించాలని కోరారు.

# అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు: మంత్రి అనిత హెచ్చరిక



**అమరావతి / శాసనసభ :** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని ఏపీ హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసే వారిని సహించబోమన్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలిచేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చినట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

శాసనసభ
గురువారం 03 అక్టోబర్ - 2024

# నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు దంపతులు







**చండూర్ అక్టోబర్ 2 (శాసనసభ న్యూస్):** రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీజీ విద్యాసంస్థల్లో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కోడి అరుణలు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయమని అన్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నామని, పేద విద్యార్థులకు స్కూల్ ఫీజులలో రాయితీని కల్పిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యం సరిగాలేని నిరుపేదలకు మెడిసిన్ కొనుకొనుట కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, గణేష్, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండల కేంద్రంలో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు

- వాడ వాడల బతుకమ్మ వేడుకలు.
- దుర్గామాత నవరాత్రులు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి.
- చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బీనమోని యాదయ్య.





**చింతపల్లి, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణవ్యాప్తంగా బతుకమ్మ సంబురాలు బుధవారంతో మొదలయ్యాయి. తీరొక్క పూలతో అంగరంగ వైభవంగా తీర్చిదిద్దిన బతుకమ్మలు కొలువుదీరాయి. తొలిరోజు ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ తెలంగాణలో సంబురంగా షురూ అయ్యాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. సాయంత్రం బతుకమ్మలను ఒకేచోటకు చేర్చి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ వివిధ రకాల పాటలతో కోలాహలంగా పండుగను జరుపుకున్నారు. బతుకమ్మ అంటేనే ప్రకృతిని పూజించే.. పూలనే కొలిచే పండుగ. చింతపల్లి మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర శివాలయం ఆలయం ఆవరణలో బుధవారం నాడు వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. బతుకమ్మలతో ఆలయానికి మహిళలు పోటెత్తారు. ఉయ్యాల పాటలతో ఆలయం మారుమోగింది. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధి మొదలుకొని చింతపల్లి చౌరస్తా, బీసీ కాలని, బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలు, చింతపల్లి పాత ఊర్లో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వర శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహిళలకు ఇబ్బంది జరగకుండా గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలను చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బీనమోని యాదయ్య పర్యవేక్షించారు. మహిళా మణులతో పాటు బతుకమ్మ సంబరాలకు సహకరించిన విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, ప్రతి ఒక్కరు పాల్గొని ఎంగిలిపు బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం ఎంగిలిపువ్వు బతుకమ్మలను గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## చండూరులో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ



**చండూరు అక్టోబర్ 2 (శాసనసభ న్యూస్ ) :** చండూరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం ఎంగిలి పువ్వు బతుకమ్మను ఘనంగా నిర్వహించారు. మహిళలు అందరూ కలిసి తీరొక్క పువ్వును సేకరించి వాటి గురించి వివరిస్తూ బతుకమ్మను పేర్చి ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలతో మహిళలు చిన్నారులు అందరూ కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు. పువ్వుల యొక్క విశిష్టతను తెలియజేస్తూ బతుకమ్మ కార్యక్రమాల ద్వారా పిల్లల్లో తమ తోటి వారితో కలిసిమెలిసి ఉండడం ద్వారా సమాజ స్పృహ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు చిన్నారులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిమినేడులో ఘనంగా ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఎంగిలి పువ్వు బతుకమ్మ ఒక ప్రత్యేకమైన పండుగ. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఎలిమినేడు గ్రామంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో మహిళలు ఉత్సవాలను జరుపుకుంటారు. బతుకమ్మ పండుగలో పూలతో రూపొందించిన ఎంగిలి పువ్వు బతుకమ్మను పేర్చి నృత్యాలు, పాటలు పాడుతూ, ఆడపడుచులందరూ ఆనందంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొన్నారు.

## ఎంగిలిపువ్వు బతుకమ్మ సంబరాలు



**తుర్కయంజాల్,అక్టోబర్ 02 (శాసనసభ ) :** ఎంగిలి పువ్వు బతుకమ్మ ఒక ప్రత్యేకమైన పండుగ తుర్క యంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునుగనూర్ 15 వార్డులో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో మహిళలు ఉత్సవాలను జరుపుకుంటారు. బతుకమ్మ పండుగలో పూలతో రూపొందించిన ఎంగిలి పువ్వు బతుకమ్మను పేర్చి నృత్యాలు, పాటలు పాడుతూ, ఆడపడుచులందరూ ఆనందంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి,మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు



**తుర్కయంజాల్, అక్టోబర్ 02 (శాసనసభ) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని మునగనూరు శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలతో సత్కరించి గాంధీజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 1వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్త హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూవారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోగ్రామ మాజీ సర్పంచ్ నక్క శ్రీనివాస్ గౌడ్ , ఉపసర్పంచ్ రాజు గౌడ్,తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తా వెంకటరెడ్డి, వాసవి సంఘం అధ్యక్షులు ఆకుతోట శ్రీనివాస్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, మునగనూరు వాసవి సేవా సమితి అధ్యక్షులు సాదు శ్రీను గుప్త, గుండా నరసింహారావు , పేరం కృష్ణ కిషోర్, టిఆర్ఎస్ పార్టీ మునుగనూరు అధ్యక్షులు దోమలపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేశానని కొండా సురేఖ అనలేదా?



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** హీరోయిన్లకు సంబంధించి మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేశానని కొండా సురేఖ అనలేదా? నాకు కుటుంబం, భార్యాపిల్లలు లేరా? అని నిలదీశారు. ఆమెపై సోషల్ మీడియా పోస్టులతో తమకు సంబంధం లేదన్నారు. కొండా సురేఖ ఏడిస్తే తమకు సంబంధం లేదన్నారు. మాపై ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఆడవాళ్లు బాధపడరా? వారు ఏడవరా? అని నిలదీశారు.కాంగ్రెస్ నేతలు ఇదివరకు మాట్లాడిన బూతులను గుర్తుకు తెచ్చుకోవాలని వ్యాఖ్యానించారు. వారు తిట్టినప్పుడు ఇతరుల మనోభావాలు దెబ్బతినలేదా? అని ప్రశ్నించారు. కొండా సురేఖ, సీతక్కలు సీఎం రేవంత్ రెడ్డి నోరును ఫినాయిల్‌తో కడగాలని సూచించారు.సోషల్ మీడియాలో కేసీఆర్‌ను తిట్టిపోసినప్పుడు మాట్లాడలేదన్నారు. చేతకాకనే కాంగ్రెస్ తమపై దాడులు చేయిస్తోందని మండిపడ్డారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేక దాడులు చేయిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్యూరిటీ లేకుండా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబులు మూసీ ప్రాంతంలో తిరగాలని సవాల్ చేశారు. జగ్గారెడ్డి, మధు యాష్కీలు హైడ్రాను వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు.బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఓ అండర్‌స్టాండింగ్ ఉందని ఆరోపించారు. అందుకే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఐటీ దాడుల గురించి బీజేపీ మాట్లాడటం లేదన్నారు. మూసీ బాధితుల కోసం రేపు ఎల్బీ నగర్‌కు వెళుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ వాళ్ళు అడ్డొస్తే ఏం చేయాలో అది చేస్తామని హెచ్చరించారు. తమకు ఆత్మరక్షణ కూడా ముఖ్యమే అన్నారు

## డేటా సరిగా లేకపోవడం వల్లే రుణమాఫీ ఆలస్యం:జగ్గారెడ్డి.



**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** రైతులకు రుణమాఫీ ఆలస్యం కావడంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. తాము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రుణమాఫీ చేశామని, డేటా సరిగా లేకపోవడంతో మిగిలిన రుణమాఫీ ఆలస్యమవుతోందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామన్నారు. ఆర్థికంగా ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామన్నారు. దాచుకోవడానికి ఏమీలేదని, డేటా సరిగా లేకపోవడం వల్లే మిగిలిన రుణమాఫీ కాలేదన్నారు.రుణమాఫీ జరగలేదని బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద దీక్ష చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో తన ఉనికిని పెంచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. విదేశాల నుంచి నల్లధనం తెస్తానని చెప్పిన ప్రధాని మోదీ దానిని తెచ్చారా? అని నిలదీశారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ చెప్పారని, ఆయన చెప్పిన ప్రకారం ఈ 11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని... కానీ, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని నిలదీశారు.రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బీజేపీ ఆ హామీని నెరవేర్చలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పి, రెట్టింపు చేశారని ఆరోపించారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తులం రూ. 28 వేలుగా ఉన్న బంగారం ఇప్పుడు రూ. 1 లక్షకు పెరిగిందని మండిపడ్డారు. అన్నింటి ధరలు పెంచినా ప్రజలు తమనే గెలిపిస్తున్నారని బీజేపీ వాళ్లకు కళ్లు నెత్తికెక్కాయని ధ్వజమెత్తారు. బీజేపీ వాళ్లలా నటన తమకు రాదని, తాము ప్రాక్టికల్‌గా ఉంటామన్నారు.

# శేరిగూడా లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించార్జ్, ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. తెలియజేసిన గౌరవ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, కౌన్సిలర్లు ఇర్లపల్లి సునీత వెంకటరెడ్డి, ఆకుల మమత ఆనంద్, నరాల విశాల విద్యాసాగర్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సంప్రదాయాల పరిరక్షణతోనే అభివృద్ధి సాధ్యం



**హైదరాబాద్, శాసన సభ న్యూస్,నెట్ వర్క్ :** ఏ రాష్ట్రంలో అయితే ప్రశాంతమైన వాతావరణం నెలకొని, సంప్రదాయాలు కాపాడబడుతాయో, సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించే వాళ్లకు ఎక్కడైతే గౌరవం దక్కుతుందో ఆ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని సంపూర్ణంగా విశ్వసిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.అవధూత దత్త పీఠాధిపతి శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దుండిగల్ ఆశ్రమంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్త సభా మంటపాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి తెలంగాణకు విచ్చేసినందుకు రాష్ట్ర ప్రజల తరఫున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.దసరా నవరాత్రి ఉత్సవాల ప్రారంభ సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రజలందరికీ ముఖ్యమంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైసూర్‌లో జరగాల్సిన దసరా నవరాత్రి ఉత్సవ కార్యక్రమాలను స్వామీజీ ఇక్కడ నిర్వహించడం తెలంగాణకు శుభ సూచకమని పేర్కొన్నారు.శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీ (బాల స్వామీజీ)తో పాటు ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.వేదవ్యాస మహర్షి విరచితమైన శ్రీమద్భాగవతానికి పరమపూజ అప్పాజీ రాసిన వ్యాఖ్యాన పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# పేదల జోలికొస్తే ఖబర్దార్! ..
# హైడ్రా చర్యలపై కిషన్ రెడ్డి ఫైర్



**శాసనసభ /హైదరాబాద్ :** మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి భరోసా కల్పించారు మూసీ సుందరీకరణలో నిర్వాసితులవుతున్న కుటుంబాలను బాధితులను పరామర్శించారు.అంబర్‌పేట్ నియోజకవర్గంలోని ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్ నుంచి తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకు బస్తీల్లో నిర్వాసితులను స్వయంగా కలిసి, వారి గోడును ఆవేదనను విన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాల కూల్చివేత పేరిట రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ధ్వంసరచన కనీవినీ ఎరుగని స్థాయిలో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నదని కేంద్ర అన్నారు. హైడ్రా పేరిట సర్కారు సాగిస్తున్న పేద ప్రజల బతుకులను ఛిద్రం చేస్తోందని తెలిపారు. పైసా పైసా కూడబెట్టి కట్టుకున్న ఇండ్లు కండ్లముందే చెదిరిపోతుంటే ప్రజలు గుండెబరువుతో దిక్కుతోచని స్థితిలో పడిపోయారన్నారు. మూసీ ప్రక్షాళన పేరుతో తమ ఇళ్లను కూల్చేసేందుకు అధికారులు మార్క్ చేశారని, బాధిత ప్రజలు కేంద్రమంత్రికి గోడు వెళ్లబోసుకున్నారని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల బాధ చూస్తుంటే ఆవేదన కలుగుతోందని కిషన్ రెడ్డి అన్నారు పేదల ఇండ్లను కూల్చేందుకు బుల్డోజర్లు రావాలంటే%ొ% తమపై నుంచి పోవాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందుగా పేద ప్రజలకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.మూసీ సుందరీకరణ పేరుతో మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లు కూలగొట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పేదల ఇండ్లు కూల్చివేసిందని, ప్రజలకు ప్రభుత్వం ఇవ్వకపోగా .. ప్రజలు తమ కష్టార్జితంతో ఒక్కో ఇటుక పేర్చుకుని కట్టుకున్న ఇండ్లను కులుస్తారా అంటూ మండిపడ్డారు. బస్తీలు, మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పేదల ఇండ్లు కూల్చే అధికారం ఏ ప్రభుత్వానికి కూడా లేదని.. గతంలో మాజీ సీఎం కేసీఆర్ మూసీ సుందరీకరణ పేరుతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, హైడ్రా తరహాలోనే కూల్చివేతల కోసం ఇండ్లపై మార్కింగ్ చేశారని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామంటూ నాన్చివేత ధోరణితో మభ్యతో రోడ్లు నిర్మించి, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించడంతో పాటు రేషన్ కార్డులు ఇచ్చి హౌస్ నెంబర్లు కల్పించామని చెప్పారు. అయితే, అనేక సంవత్సరాల తర్వాత నేడు సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు కూల్చేందుకు పూనుకుందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. పేదవాడి ఇంటిపై బుల్డోజర్ వస్తే తీవ్రమైన పరిణామాలుంటాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. పేదవాడి సమాధులపై మొక్కలు పెట్టి ు ఆవేదనను కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి తెలిపారు. హైడ్రా పేరుతో పేదల గూడు కూలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. మూసీ నిర్వాసితుల పక్షాన బిజెపి అండగా ఉంటుందని, వారికి అన్యాయం జరిగితే ఊరుకోబోమంటూ కిషన్ రెడ్డి.. రేవంత్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పేదలకు ఇండ్లు కట్టించాల్సిందిపోయి.. పేదల ఇండ్లను కూల్చివేయడం దుర్మార్గమంటూ కిషన్ రెడ్డి మండిపడ్డారు. మూసీ పరివాహక ప్రజలెవ్వరూ అధైర్యపడొద్దని, వారందరికీ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కూల్చివేతలకు వ్యతిరేకంగా పోరాడుతామని హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి భరోసాతో కిషన్ రెడ్డికి మద్దతుగా నినాదాలు చేశారు. అంబర్ పేట గుండెధైర్యం కిషన్ రెడ్డి అంటూ స్లోగన్స్ ఇచ్చారు.

# ఎంగిలి పువ్వు బతుకమ్మ పండుగ సంబరాలు.



**చండూర్ అక్టోబర్ 02 (శాసనసభ ) :** ఘట్టుపల్ మండలం పరిధిలో అంతం పేట గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్.పి.టి.సి. పుసపాటి శంకర ప్ప పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని చిన్నారులు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి సాంస్కృతిక సాంప్రదాయం దుస్తులు తో జరుపుకునే పండుగే “బతుకమ్మ పండుగఅన్నారు. బతుకమ్మను మించిన వేడుక మరోకటి లేదని,లిఖిత సాహిత్యం లేని సమయంలో బతుకమ్మ పాట ఒక తరం నుంచి మరోక తరానికి వారసత్వంగా వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు, చిన్నారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మేయర్ బొంతును పరామర్శించిన సీఎం




**హైదరాబాద్, శాసన సభ :** తల్లి మరణంతో దుఃఖంలో ఉన్న నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. రెండు రోజుల కిందట రామ్మోహన్ మాతృమూర్తి కమలమ్మ మరణించారు. సీఎం తన సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి నగరంలోని చర్లపల్లిలో రామ్మోహన్ నివాసానికి వెళ్లి వారి తల్లి కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# అనాధికారికంగా ప్రెస్, పోలీస్, ఆర్మీ స్టిక్కర్ వేసుకున్న వారికి కఠిన చర్యలు తప్పవు.




**పెద్దపల్లి,అక్టోబర్ 02( శాసనసభ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రామగుండం సిపి, ట్రాఫిక్ ఏసిపి ఆదేశాల మేరకు అయ్యప్ప టెంపుల్ వద్ద స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ నేతృత్వంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు.ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ మరియు ప్రెస్ పోలీస్ ఆర్మీ వాహనాలపై అనాధికారంగా స్టిక్కర్ వేసుకున్న వాహనాలను వారి చేతనే తొలగింప చేశారు వాహనాలపై జరిమాణాలు విధించారు.రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు , లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



**చింతపల్లి, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :**
సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను చింతపల్లి చౌరస్తాలో బుధవారం నిర్వహించడం జరిగింది. ముందస్తుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రత్నకుమారి. అనంతరం పళ్ళు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందులో ఏనుగుల వెంకటయ్య, కందుకూరి గిరి, పోలే సురేష్ తదితర బహుజన నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆడిన మంత్రి కొండా సురేఖ



**శాసన సభ,ప్రతినిది / వరం గల్ :** వరంగల్ జిల్లా పోచమ్మ మైదాన్ లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ నందు ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తిప్పర్తి, అక్టోబర్ 02, శాసనసభ న్యూస్ :** తిప్పర్తి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ నందు విద్యార్థులు పూలలు అలంకరించి బతుకమ్మలు తయారుచేసి ఆడి పాడారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ అపర్ణ మాట్లాడుతూ ప్రకృతి పూలను మనకిచ్చిన వరమని బుధవారం నుండి దసరా సెలవులు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు పూలను పేర్చి బతుకమ్మలు తయారుచేసి ఆడి పాడారు పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నదని ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలకు ప్రకృతి పైన ప్రేమ చెట్లను పెంపకం వాటి యొక్క ప్రాముఖ్యత తెలుస్తుందని బతుకమ్మ తెలంగాణలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను
## తప్పుబట్టిన సబితా ఇంద్రారెడ్డి.



**రంగారెడ్డి, శాసనసభ ప్రతినిధి :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తప్పుబట్టారు. కేటీఆర్‌పై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.సురేఖమ్మా, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది, కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయమని పేర్కొన్నారు. రాజకీయాల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదని, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదని రాసుకొచ్చారు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలని, తద్వారా సమాజానికి ఆదర్శంగా ఉండాలని హితవు పలికారు.మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించారా? అని కొండా సురేఖను ఉద్దేశించి ప్రశ్నించారు. బాధ్యతగల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమన్నారు.కేటీఆర్ హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేశారని, సమంత, నాగచైతన్య విడిపోవడానికి కారణమయ్యారని కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో సబితా ఇంద్రారెడ్డి స్పందించారు.ఇదిలా ఉండగా, కొండా సురేఖ మీద సోషల్ మీడియా ట్రోల్స్‌ను కూడా సబితా ఇంద్రారెడ్డి తప్పుబట్టారు. తోటి మహిళగా కొండా సురేఖ బాధని నేను అర్థం చేసుకోగలనని, మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు, సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నప్పుడు బాధ్యతగా ఉండాలని నిన్న పోస్ట్ పెట్టారు.


# 800 చెరువులు కబ్జా చేసిన బీఆర్ఎస్ నేతలు




**హైదరాబాద్, శాసనసభ న్యూస్ నెట్ వర్క్:** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో సుమారు 800లకు పైగా చెరువులు, కుంటలను బీఆర్ఎస్ నేతలు కబ్బా చేశారని టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బుధవారం ఆయన హైదరాబాధ్ లో మీడియాతో మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకుని బీఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా ప్రభుత్వం భూములు, ధనం లూఠీ చేశారని దుయ్యబట్టారు. కబ్బాదారుల కోరలు పీకేయాలని తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారని ఆయన చెప్పారు. హైడ్రా భూ కబ్జాదారుల పాలిట సింహస్వప్నంగా మారడం బీఆర్ఎస్ నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. చెరువులు, కుంటల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత హైడ్రా ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన చెప్పారు. మూసీ నది ప్రవాహానికి అడ్డుగా నిర్మించిన కట్టడాలను కూడా ప్రభుత్వం కూల్చివేయనుందని ఆయన వివరించారు.

శాసనసభ





# వారం రోజులు అక్కర్లేదు!

''ఖైదు చెయ్ ఖైదు చెయ్... నేరస్తుణ్ణి ఖైదు చెయ్... ఖైదు చెయ్ ఖైదు చెయ్... నేరస్తుణ్ణి ఖైదు చెయ్'' అంటూ మొదలవుతుంది 'వేట్టయాన్: ద హంటర్' సినిమా తెలుగు ట్రైలర్.రజనీకాంత్ హీరోగా 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వేట్టయాన్'. అమితాబ్ బచ్చన్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్, రితికా సింగ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు.లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఈ నెల 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా 'వేట్టయాన్' ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. 'ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉంది', 'నేరస్తుణ్ణి వెంటనే పట్టుకోవాలి.అందుకు ఏ యాక్షన్ అయినా తీసుకోండి', 'ఒక వారంలో ఎన్‌కౌంటర్ జరిగిపోవాలి' (రావు రమేశ్), 'అక్కర్లేదు సార్... వారం రోజులు అక్కర్లేదు... మూడే రోజుల్లో డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు వస్తుంది' (రజనీకాంత్), 'కాలం విలువ తెలిసిన మనిషి మాత్రమే ఏదైనా సాధించగలడు' (రానా), 'న్యాయం అన్యాయం అయినప్పుడు న్యాయంతోనే సరిచేయాలి.అంతేకానీ... ఇంకో అన్యాయంతో కాదు' (అమితాబ్ బచ్చన్), 'నన్ను ఏ పోస్ట్‌లోకి తిప్పికొట్టినా నేను మాత్రం పోలీస్‌వాడినే సార్... నా నుంచి వాడిని కాపాడటం ఎవ్వరి వల్ల కాదు (రజనీకాంత్)' అన్న డైలాగ్స్ ఈ ట్రైలర్‌లో ఉన్నాయి.

# ఆ చప్పట్ల స్ఫూర్తితోనే ఇక్కడిదాకా వచ్చాం



''ద్విపాత్రాభినయం కూడా అనుభవం లేని నేను, ఈ సినిమాలో నాలుగు పాత్రల్ని పోషించా. ఆ పాత్రలన్నీ చాలా బాగుంటాయి'' అన్నారు శ్రీవిష్ణు.ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'శ్వాగ్'. రీతూవర్మ కథానాయిక. మీరాజాస్మిన్, దక్ష నాగర్కర్ కీలక పాత్రల్ని పోషించారు. హసిత్ గోలి దర్శకుడు. టి.జి.విశ్వప్రసాద్ నిర్మించారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. వివేక్ ఆత్రేయ, అనుదీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేడుకని ఉద్దేశించి శ్రీవిష్ణు మాట్లాడుతూ ''తరాలకు సంబంధించిన చాలా పెద్ద కథ ఇది. ఇలాంటి కథని చెప్పడం అంత సులభం కాదు. దర్శకుడు హసిత్‌పైనా, చిత్రబృందంపైనా నమ్మకంతో రంగంలోకి దిగా. తెలుగు ప్రేక్షకుల ప్రోత్సాహం వల్ల మేం గెలుస్తూ ఉంటాం. అలా ఎన్నో విజయాలు దక్కాయి. ఈ సారి మాత్రం ప్రేక్షకుల్ని గెలిపించాలని మేం కష్టపడ్డాం. సినిమా నచ్చితే చివర్లో రెండు చప్పట్లు కొట్టమని ప్రేక్షకుల్ని కోరుతున్నాం. ఆ చప్పట్ల స్ఫూర్తితోనే ఇక్కడిదాకా వచ్చాం. ఈ సినిమాలో కథతోపాటు, అద్భుతమైన కామెడీ, స్వచ్ఛమైన భావోద్వేగాలు ఉంటాయి. చాలా రోజులపాటు గుర్తుండిపోవడమే కాకుండా, ప్రేక్షకులపై గొప్ప ప్రభావం చూపించే చిత్రమిది'' అన్నారు. నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ మాట్లాడుతూ ''మార్కెట్‌ని మించిన పరిధితో కొన్ని సినిమాల్ని చేస్తుంటాం. 'గూఢచారి', 'ఓ బేబి', 'కార్తికేయ 2' అలా చేసినవే. 'శ్వాగ్' కూడా ఆ జాబితాలోకి చేరడంతోపాటు, అంత పెద్ద విజయాన్ని అందించే చిత్రం అవుతుంది. ఇందులో శ్రీవిష్ణు చేసిన పాత్రలు వేటికవే కొత్తగా ఉంటాయి. రీతూవర్మ, మీరాజాస్మిన్, ఇతర తారాగణం, సాంకేతిక బృందం పనితీరు గుర్తుండిపోతుంది'' అన్నారు.దర్శకుడు మాట్లాడుతూ ''తాను హీరో అవ్వాలని కాకుండా, కథే హీరో కావాలని సినిమాలు చేసే కథానాయకుడు శ్రీవిష్ణు. నాలుగు పాత్రల్లో చాలా బాగా నటించారు. దసరా అయిపోయిన తర్వాత కూడా ఈ సినిమాని చూస్తూనే ఉంటార''న్నారు. రీతూవర్మ మాట్లాడుతూ ''నా గత చిత్రాలకి పూర్తి భిన్నమైన పాత్రని ఇందులో చేశా. శ్రీవిష్ణు, హసిత్‌లతో కలిసి పనిచేయడం గుర్తుండిపోతుంది'' అన్నారు. ఈ కార్యక్రమంలో సినిమా నటీనటులు, సాంకేతిక బృందం పాల్గొంది.

# 'మీ చేతి చుర్మా తిన్నాక మా అమ్మ గుర్తొచ్చారు' - నీరజ్ తల్లికి ప్రధాని మోదీ లేఖ




భారత ప్రధాని నరేంద్ర మోదీ తాజాగా స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా తల్లికి లేఖ రాశారు. అందులో ఆమె ఇంట్లో తయారు చేసిన స్పెషల్ వంటకం గురించి ప్రస్తావించి కొనియాడారు. గతంలో ఇంట్లో తయారుచేసిన చుర్మా తనకు కావాలని కొన్నిరోజుల క్రితం నీరజ్ చోప్రాను మోదీ కోరగా, దానికి నీరజ్ తల్లి సరోజ్ దేవి తాజాగా మోదీ కోసం ప్రత్యేకంగా చుర్మా తయారు చేసి పంపారు. అది తిన్న ఆయన తన ఆనందాన్ని ఓ లేఖ రూపంలో రాశారు.''నీరజ్ ఈ చుర్మా గురించి గతంలో నాతో చెప్పాడు. కానీ ఈ రోజు అది తిన్న తర్వాత నేను ఎంతో భావోద్వేగానికి గురయ్యాను. మీ అపారమైన ప్రేమ, ఆప్యాయతతో నిండిన ఈ బహుమతి నాకు మా అమ్మను గుర్తు చేసింది. అమ్మ శక్తి, ఆప్యాయత, అంకిత భావానికి ప్రతిరూపం. ఇది చాలా యాదృచ్ఛికం. నవరాత్రి పండుగకు ఒక్క రోజు ముందు నాకు ఈ అమ్మవారి ప్రసాదం లభించింది. సాధారణంగా నవ రాత్రులలో 9 రోజులు నేను ఉపవాసం ఉంటాను. ఓ రకంగా మీరు తయారు చేసిన ఈ చూర్మ నా ఉపవాసానికి ముందు నా ప్రధాన ఆహారంగా మారింది. మీరు చేసిన ఆహారం రుచి చూశాక, సోదరుడు నీరజ్‌కు దేశం కోసం పతకాలు సాధించే శక్తిని ఎలా వస్తుందో నాకు బాగా అర్థమైంది. అదే విధంగా ఈ చూర్మ శక్తి నవరాత్రుల సందర్భంగా దేశానికి సేవ చేయడానికి నాకు బలాన్ని ఇస్తుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చూడాలనే నా సంకల్పాన్ని సాకారం చేసుకోవడానికి నేను మరింత అంకితభావంతో పని చేస్తానని హామీ ఇస్తున్నాను. నా హృదయపూర్వక ధన్యవాదాలు'' అంటూ నీరజ్ చోప్రా తల్లిని కొనియాడారు.

# సర్ఫరాజ్ ఖాన్ 'డబుల్' ట్రీట్ – ఇరానీ కప్‌లో ద్వీశతకంలో అదుర్స్




రెస్ట్ ఆఫ్ ఇండియా, ముంబయి మధ్య జరుగుతున్న ఇరానీ కప్ టోర్నీలో టీమ్ఇండియా యువ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ అదరగొడుతున్నాడు. 253 బంతుల్లోనే 23 ఫోర్లు, 3 సిక్స్‌ల సాయంతో అతడు డబుల్ సెంచరీ సాధించాడు.రెస్ట్ ఆఫ్ ఇండియా, ముంబయి మధ్య ఇరానీ కప్ జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఈ ట్రోఫీలో ముంబయి తరఫున ఆడుతున్న టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ అద్భుతమైన పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. 253 బంతుల్లో 23 ఫోర్లు, 3 సిక్స్‌ల సహాయంతో అతడు తాజాగా డబుల్ సెంచరీ సాధించాడు.అంతకుముందే 150 బంతుల్లో శతకం బాదిన సర్ఫరాజ్, మరో 103 బంతుల్లో ద్విశతకాన్ని సాధించాడు.ఈ నేపథ్యంలో ఇరానీ కప్‌లో ముంబయి తరఫున డబుల్ సెంచరీ సాధించిన తొలి బ్యాటర్‌గానూ సర్ఫరాజ్ నయా రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో పాటు ఇరానీ కప్‌లో అతి పిన్న వయసు (26 ఏళ్ల 346 రోజులు)లో ద్విశతకం సాధించిన నాలుగో ఆటగాడిగానూ సర్ఫరాజ్ అరుదైన ఘనత సాధించాడు.అయితే ఈ లిస్ట్‌లో మరో స్టార్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ (21 ఏళ్ల 63 రోజులు) టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో ప్రవీణ్ ఆమ్రే (22 ఏళ్ల 80 రోజులు), గుండప్ప విశ్వనాథ్ (25 ఏళ్ల 255 రోజులు) వరుసగా రెండు, మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే, రెండో రోజు 132 ఓవర్ల ఆట ముగిసే సమయానికి ముంబయి 516/8 స్కోరుతో ఉంది. సర్ఫరాజ్ (216లి), శార్దూల్ ఠాకూర్ (21లి) క్రీజులో ఉన్నారు.అయితే ఇటీవల జరిగిన బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌కు సర్ఫరాజ్ ఎంపికయ్యాడు. కానీ, రెండు టెస్టుల్లోనూ అతడికి ఆడే అవకాశం రాలేదు. దీంతో తొలి టెస్టు జరిగినప్పుడు దులీప్ ట్రోఫీ కోసం, అలాగే రెండో టెస్టులో సమయంలో ఇరానీ కప్ కోసం జట్టు నుంచి అతడిని రిలీజ్ చేశారు.

# త్వరలో గాంధీ టాక్స్



ఇటీవల 'మహారాజ' చిత్రంతో ప్రేక్షకులను అలరించారు విజయ్ సేతుపతి. వైవిధ్యమైన పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆయన నటిస్తోన్న మరో విభిన్న చిత్రం 'గాంధీ టాక్స్'సత్యం, శాంతి, ప్రేమ, అహింస నేపథ్యంలో సాగే మూకీ చిత్రమిది. దీనిని కిశోర్ పాండురంగ బేలేకర్ రూపొందిస్తున్నారు. ఇందులో అరవింద్ స్వామి, అదితి రావ్ హైదరీ, సిద్ధార్థ్ జాదవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసి విఫలమైన మహదేవ్ అనే ఓ నిరుద్యోగి..వ్యాపారంలో నష్టాలను ఎదుర్కొంటున్న బోస్‌మన్‌తో స్నేహం చేసి తన జీవితాన్ని మార్చుకోవాలనుకుంటాడు. ఈ ప్రయాణంలో మహదేవ్ ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నాడనేది ఈ సినిమాలో చూపించనున్నారు. ఈ చిత్రాన్ని గతేడాది ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియాలో ప్రదర్శించారు. గాంధీ జయంతి సందర్భంగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించిన ఓ వీడియోను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది చిత్రబృందం. త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.



# 'మా నాన్న సూపర్ హీరో' ట్రైలర్ విడుదలకి తేదీ ఖరారు

అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో టాలీవుడ్ నటుడు సుధీర్ బాబు తన రాబోయే ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి మూవీ మేకర్స్ 'మా నాన్న సూపర్ హీరో' అనే టైటిల్ ని లాక్ చేసారు.ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్‌లను కిక్‌స్టార్ట్ చేసింది. ఈ చిత్రం ప్రేమ మరియు అనుబంధం యొక్క ఇతివృత్తాలను అన్వేషించే హృదయపూర్వక తండ్రీ కొడుకుల డ్రామా. ఇటీవలే మూవీ మేకర్స్ విడుదల చేసిన ఈ సినిమాలోని సాంగ్స్ కి సూపర్ రెస్పాన్స్ లభించింది. తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమా యొక్క ట్రైలర్ ని అక్టోబర్ 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.ఈ విషయాన్ని తెలియజేసేందుకు మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసారు. ఈ చిత్రంలో సాయి చంద్, సాయాజీ షిండే, రాజు సుందరం, శశాంక్, ఆమని మరియు అన్నీ కీలక పాత్రలలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో సుధీర్ బాబు సరసన ఆర్నా జోడిగా నటించింది. సాంకేతిక బృందంలో సినిమాటోగ్రాఫర్‌గా సమీర్ కళ్యాణి, సంగీత దర్శకుడు జై క్రిష్, ఎడిటర్‌గా అనిల్ కుమార్ పి ఉన్నారు.చిత్ర స్క్రిప్ట్‌ను అభిలాష్ రెడ్డి కంకర, %వీూ% భరద్వాజ్ మరియు శ్రవణ్ మాదల సహ రచయితగా చేసారు. ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రను పోషించిన రాజు సుందరం నృత్య దర్శకుడిగా కూడా పనిచేస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్‌గా ఝాన్సీ గోజాలా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా మహేశ్వర్‌రెడ్డి గోజాలా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా అక్టోబర్ 11న విడుదల కానుంది. వి సెల్యులాయిడ్స్ బ్యానర్‌పై సునీల్ బలుసు సిఎమ్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



వారం రోజులు అక్కర్లేదు!

''ఖైదు చెయ్ ఖైదు చెయ్... నేరస్తుణ్ణి ఖైదు చెయ్... ఖైదు చెయ్ ఖైదు చెయ్... నేరస్తుణ్ణి ఖైదు చెయ్'' అంటూ మొదలవుతుంది 'వేట్టయాన్: ద హంటర్' సినిమా తెలుగు ట్రైలర్. రజనీకాంత్ హీరోగా 'జై భీమ్' ఫేమ్ టీజే జ్ఞానవేల్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వేట్టయాన్'. అమితాబ్ బచ్చన్, ఫాహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, మంజు వారియర్, రితికా సింగ్ ఇతర లీడ్ రోల్స్‌లో నటించారు.లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో ఈ నెల 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా 'వేట్టయాన్' ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు. 'ఈ దేశంలో ఆడపిల్లలకు భద్రత లేదు. కానీ పోరంబోకులకు బాగా భద్రత ఉంది', 'నేరస్తుణ్ణి వెంటనే పట్టుకోవాలి.అందుకు ఏ యాక్షన్ అయినా తీసుకోండి', 'ఒక వారంలో ఎన్‌కౌంటర్ జరిగిపోవాలి' (రావు రమేశ్), 'అక్కర్లేదు సార్... వారం రోజులు అక్కర్లేదు... మూడే రోజుల్లో డిపార్ట్‌మెంట్‌కు మంచి పేరు వస్తుంది' (రజనీకాంత్), 'కాలం విలువ తెలిసిన మనిషి మాత్రమే ఏదైనా సాధించగలడు' (రానా), 'న్యాయం అన్యాయం అయినప్పుడు న్యాయంతోనే సరిచేయాలి.అంతేకానీ... ఇంకో అన్యాయంతో కాదు' (అమితాబ్ బచ్చన్), 'నన్ను ఏ పోస్ట్‌లోకి తిప్పికొట్టినా నేను మాత్రం పోలీస్‌వాడినే సార్... నా నుంచి వాడిని కాపాడటం ఎవ్వరి వల్ల కాదు (రజనీకాంత్)' అన్న డైలాగ్స్ ఈ ట్రైలర్‌లో ఉన్నాయి.

# క్రికెట్‌లో న్యూ ఫ్యాబ్ 4- ఫ్యూచర్‌లో ఈ కుర్రాళ్లదే హవా!



అంతర్జాతీయ క్రికెట్‌లో కొందరు స్టార్ క్రికెటర్ల జర్నీ దాదాపు ముగింపునకు వచ్చింది. వీరి స్థానాలను భర్తీ చేసేందుకు యంగ్ క్రికెటర్లు సిద్ధంగా ఉన్నారు. కొత్త ఫ్యాబ్ 4గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ నలుగురు ప్లేయర్లు ఎవరంటే? క్రికెట్‌లో ప్రతి తరంలో కొందరు ఆటగాళ్లు తమ అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకుంటారు. ప్రస్తుతం ఫ్యాబ్ ఫోర్ అనగానే చాలా మందికి విరాట్ కోహ్లీ, స్టీవ్ స్మిత్, జో రూట్, కేన్ విలియమ్సన్ గుర్తుకువస్తారు. ఈ నలుగురు క్రికెట్ ఆడుతుండగానే కొత్త తరం భారీ అంచనాలు పెంచుతోంది. ఈ ఫ్యాబ్ ఫోర్ స్థానాలను ఆక్రమించేందుకు నలుగురు యంగ్ ప్లేయర్లు సిద్ధంగా ఉన్నారు. ప్రస్తుతం యంగ్ ప్లేయర్లు యశస్వీ జైస్వాల్, కమిందు మెండిస్, హ్యారీ బ్రూక్, రచిన్ రవీంద్ర అద్భుతంగా రాణిస్తున్నారు. నిలకడగా పరుగులు చేస్తూ ఫ్యాబ్ 4గా గుర్తింపు పొందుతున్నారు.యశస్వీ జైస్వాల్ టీమ్ఇండియా యంగ్ క్రికెటర్ యశస్వి జైస్వాల్ తన కృషి, దృఢ సంకల్పంతో ఈ స్థాయికి చేరుకున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని ఒక చిన్న పట్టణంలో జన్మించిన అతడు క్రికెట్ కలలను సాకారం చేసుకొనేందుకు ముంబయిలో అడుగుపెట్టాడు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని భారత జట్టులో చోటు సంపాదించాడు. వెస్టిండీస్‌తో జరిగిన తన మొదటి టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. చిన్న వయస్సులోనే ప్రశాంతత, మెచ్యూరిటీ చూపాడు. ఐపీఎల్‌లో సెంచరీ బాదడంతో ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. భారత్ క్రికెట్‌ని ముందుకు తీసుకెళ్లే సత్తా తనలో ఉందని నిరూపించాడు.కమిందు మెండిస్శ్రీ లంకకు చెందిన కమిందు మెండిస్ తన బ్యాటింగ్ స్కిల్స్‌తో త్వరగా పేరు తెచ్చుకున్నాడు. దాదాపు 75 ఏళ్లలో అత్యంత వేగంగా 1000 టెస్టు పరుగులు చేసిన డాన్ బ్రాడ్‌మాన్ రికార్డును సమం చేశాడు. అంకెల గురించి మాత్రమే కాదు, మెండిస్ తన ప్రారంభ టెస్ట్ మ్యాచ్‌లో గొప్ప టెక్నిక్‌తో భారీ స్కోరు సాధించాడు. విభిన్న ఫార్మాట్‌లలో రాణించగల సామర్థ్యంతో మెండిస్‌ని శ్రీలంక ఫ్యూచర్ స్టార్‌ని చేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో మెండిస్ ఉజ్వల భవిష్యత్తు కోసం సిద్ధంగా ఉన్నాడు.హ్యారీ బ్రూక్ ఇంగ్లాండ్‌కు చెందిన హ్యారీ బ్రూక్ తన దూకుడుతో ఆకట్టుకుంటున్నాడు. తన నిర్భయమైన బ్యాటింగ్‌తో బ్రూక్ త్వరగా గుర్తింపు పొందాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో సంచలన ప్రదర్శనలు చేసిన బ్రూక్, అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. వేగంగా పరుగులు చేయడంతోపాటు అంతే సమర్థంగా బాల్‌ని డిఫెన్స్ చేయగలడు.

Jai DURGA BHAVANI
BUILDING PLANNERS
T.Satyanarayana
Cell: 93953 85229
86887 83383
HMDA, DTCP,
Layout Approvals,
Building Permissions,
Construction Drawing,
Estimations,
Valuations
RERA Approvals,
All GHMC Works,
We Undertake Building,
Constructions & Development,
Bank Loans
Building Elevation Designs
# K P Towers,Above Telangana State Co-Operative Apex bank,
Brahmanapally road,Ragannaguda,Turkayamjal, Rangareddy-Dist-501510.

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
|| గురువారం 03 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

## అంగడి పేట గ్రామంలో

# ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు






**చండూర్ అక్టోబర్ 3 (శాసనసభ న్యూస్):** రంగురంగుల పూలు శిఖరంగా పేర్చి ఆ పైన గౌరమ్మను ఉంచి చిన్నారుల నుంచి పెద్దల వరకు జరుపుకునే పండుగే బతుకమ్మ. ఈ ఉత్సవం సాంస్కృతిక, సాంప్రదాయం, సామాజిక అనుబంధాల సమాహారం. గ్రామీణ ప్రాంతాల్లో పూసిన పువ్వులంనింటిని సేకరించి ఇంద్రధనుస్సుల్లా పేర్చడం బతుకమ్మ పండుగ వేడుకల్లో ప్రధానం. వాటిలో బంతి, చేమంతి, గునుగు, సీతజడ, గుమ్మడి , తంగేడు, గడ్డి పూలు ఇలా అన్ని రకాలు ఉన్నాయి. ఎంగిలి పువ్వ బతుకమ్మ మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మ పండుగ వరకు జరుపుకుంటారు. చిన్నారులు, మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో" అంటూ ఆటపాటలతో ఆనందంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, చిన్నారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం

# బతుకమ్మ పండుగ

### మాజి జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి




**చింతపల్లి, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆటపాటలు,కోలాటాలతో అవధుల్లేని ఆడబిడ్డల ఆనందాలతో జరుపుకునే తెలంగాణ సాంస్కృతిక వారసత్వ వైభవం బతుకమ్మ పండుగ అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనమైన పూల పండుగ సందర్భంగా ఆమె తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చికెన్ షాప్ లకు జరిమానా

**తుర్కయంజాల్, అక్టోబర్ 02: (శాసనసభ) :** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున మాంసం దుకాణాలు, మద్యం దుకాణాలు బంద్ చేయాలని ప్రభుత్వ ఆదేశాలను కొందరు వ్యాపారులు ధిక్కరణ చేశారు. తుర్కయంజాల్ పురపాలక సంఘం పరిధిలోని చికెన్ దుకాణాలపై దాడులు నిర్వహించి మాంసం అమ్మకాలు గుర్తించి జరిమానా విధించినట్లు శానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.





## మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి కి ధన్యవాదములు తెలియజేసినమున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న



**చండూరు అక్టోబర్ 2 (శాసనసభ న్యూస్ ):** మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి సౌజన్యంతో, వద్దిరాజు రవిచంద్ర ఎంపి (రాజ్యసభ) చండూరు మున్సిపల్, 9 వ వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 5 లక్షలు, & సి సి రోడ్డు నిర్మాణం కొరకు 5 లక్షల నిధులు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదములు తెలియజేసిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్ గుంటి వెంకటేశం.

## వాడవాడలా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు

**చింతపల్లి, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీ క బతుకమ్మ పండగని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండగ అని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పూరే లక్ష్మణ్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్లు పేర్కొన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంగిలి పువ్వు బతుకమ్మలు ఒక్క దగ్గర చేర్చారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. మన తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ మహిళలకు ఒక పెద్ద పండగ అని వారు పేర్కొన్నారు. 9 రోజులు ఈ బతుకమ్మ వేడుకలు గ్రామ గ్రామాన ఉత్సాహంగా ఉల్లాసంగా మహిళలు తీరో క్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శనం అన్నారు. మండలంలో గ్రామ గ్రామాన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయ పాటలను పాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి దేవాలయాల ముందు గ్రామ



ముఖ్య కూడళ్ల యందు ఈ బతుకమ్మ వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మల కోసం మహిళలు ఆడుకునేందుకు పలు గ్రామాల పెద్దలు గ్రౌండ్ స్థలాలను శుభ్రపరచి మైక్ శట్లన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు, మహిళలు, ఆడపిల్లలు పాల్గొని ఆటపాటల్లో మునిగి తేలారు.

## రేపటి నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు



**చండూర్ అక్టోబర్ 2 (శాసనసభ న్యూస్) :** చండూర్ మండలం మున్సిపాలిటీ పరిధిలో అంగడి పేట గ్రామంలో రేపు గురువారం నుంచి నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ముస్తాబు చేశారు. ఈ సంవత్సరం అక్టోబర్ 3 తేదీ నుండి 12 తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు "విజయదశమి పండుగ" జరుపుకోవాలని పురోహితులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలలో పూజ ఫలహారాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో దేవీ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ ,భారత స్వాతంత్ర సమరయోధులు , మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుక

**శాసనసభ న్యూస్ కొండమల్లేపల్లి అక్టోబర్ 2 :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి సూచన మేరకు మన కార్యాలయం మన అందరి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర సమరయోధులు మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి గార్ల జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజి వైస్ యంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ ,లాల్ బహదూర్ శాస్త్రి ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి యొక్క సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. కొండమల్లేపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన కమిటీ నాయకులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేమన్ రెడ్డి ,పెద్ది శెట్టి సుధాకర్, అందుగుల ముత్యాలు, గంధం సురేష్ ,కోడిదాల వెంకటయ్య ధనయ నీల లక్ష్మయ్య ఆకుతోట లక్ష్మీనారాయణ దాచేపల్లి నరేందర్ కర్నాటి శ్రీనివాస్ చందా ధనుంజయ కలమ్మ ,ఎలిమినేటి సాయి నూతన గంటి ఈశ్వర్,తోటపల్లి కిరణ్,మంగ్య నాయక్ కందుల వెంకట్ రెడ్డి చుండూరు వెంకటేశ్వర్లు వరికుప్పల శ్రీను,బూడిద మల్లేష్ రమేష్ దండు రవి పిల్లి కృష్ణ సాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా ఎంగిలి పువ్వు బతుకమ్మ సంబరాలు



**కొండమల్లేపల్లి ,అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ :** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీ క బతుకమ్మ పండగని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకునే ఈ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండగ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ వద్దా బుధవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని శ్రీ సీతారాముల స్వామి దేవాలయంలో, కనకదుర్గ పరమేశ్వరి దేవాలయంలో మహిళలు పెద్ద ఎత్తున ఎంగిలి పువ్వు బతుకమ్మలు ఒక్క దగ్గర చేర్చారు. ఈ సందర్భంగా మన తెలంగాణ రాష్ట్రంలో సాంస్కృతి సాంప్రదాయాలకు బతకమ్మ పండగ మహిళలకు ఒక పెద్ద పండగ అని వారు పేర్కొన్నారు. 9 రోజులు ఈ బతుకమ్మ వేడుకలు గ్రామ గ్రామాన ఉత్సాహంగా ఉల్లాసంగా మహిళలు తీరో క్క పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో నిర్వహించడం మన సంస్కృతి సాంప్రదాయానికి నిదర్శనం అన్నారు. మండలంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సాంప్రదాయ పాటలను పాడుతూ బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి దేవాలయాల ముందు గ్రామ ముఖ్య కూడళ్ల యందు ఈ బతుకమ్మ వేడుకలు మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆడుకునేందుకు పలు గ్రామాల పెద్దలు గ్రౌండ్ స్థలాలను శుభ్రపరచి మైక్ శట్లన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, మహిళలు, ఆడపిల్లలు పాల్గొని ఆటపాటల్లో మునిగి తేలారు.

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న



**చండూరు అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ :** మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి సౌజన్యంతో, వద్దిరాజు రవిచంద్ర ఎంపి (రాజ్యసభ) చండూరు మున్సిపల్, 9 వ వార్డు పద్మశాలి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 5 లక్షలు, సి సి రోడ్డు నిర్మాణం కొరకు 5 లక్షల నిధులు మంజూరు చేసినందుకు వారికి ధన్యవాదములు తెలియజేసిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న, కౌన్సిలర్లు అన్నపర్తి శేఖర్ గుంటి వెంకటేశం తదితరులున్నారు.ం.

# స్వచ్ఛ ఆదిభట్ల కార్యక్రమంలో పాల్గొన్న మర్రినిరంజన్ రెడ్డి







**ఆదిభట్ల, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఆదిభట్ల మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం నాడు గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. అనంతరం స్వీట్లు,పండ్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ ఈ సేవ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలనుపరిశుభ్రం చేశారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరారు. చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి తానే స్వయంగా చెత్తా చెదారాన్ని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కామండ్ల యాదగిరి, స్థానిక నాయకులు, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



**చండూరు అక్టోబర్ 2 (శాసనసభ న్యూస్ ) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం చండూరు మున్సిపల్ కేంద్రం లో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్వర్వర్యం లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహం చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చాక స్వచ్చ భారత్ కార్యక్రమం తీసుకురావడం జరిగింది, ఈ కార్యక్రమం వచ్చి 10 సంవత్సరాలు కావడం జరిగింది, అని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు స్థానిక బస్టాండ్ లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అన్నారు పలువురు నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,సీనియర్ నాయకులు సముద్రాల వెంకన్న,తడకమల్ల శ్రీధర్,ఉమ్మడి వెంకటాచారి,పార్టీ ఉపాధ్యక్షులు కటకం నరేష్,ఎస్సీ మోర్చా మున్సిపల్ అధ్యక్షుడు ఇరిగి కుమార్, పార్టీ కార్యదర్శి చిట్టిప్రోలు వెంకటేశం,తదిశెట్టి గంగాధర్, భుజ్జాల భూషయ్య,గన్నవరం నాగరాజు, నేర్లకంటి యాదయ్య,భూతరాజు మని తదితరులు పాల్గొన్నారు.

# NSUI ఆద్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**దేవరకొండ అక్టోబర్ 02 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** NSUI జాతీయ అధ్యక్షులు వరుణ్ చౌదరి పిలుపు మేరకు NSUI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవల్లి వెంకటస్వామి నాయకత్వంలో నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో NSUI జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ అద్వర్యంలో జాతి పిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో శాంతియుతంగా అనేక ఉద్యమాల నిర్వహించి దేశ స్వాతంత్రం తేవడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన మహోన్నత వ్యక్తి గాంధీ గారని ఆయన అన్నారు. గాంధీ చూపిన మార్గంలో పనిచేసి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏ పల్లి మండల అధ్యక్షులు మునగాల శివ, భూతం అజయ్ , విజేయుడు, వాల్ సింగ్, ఎలుక జాలెందర్, సయ్యద్ మొయిన్, కుంభం మధు, రామవత్ వంశి, యెనిమల రమేష్, నాగార్జున, రాహుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ జయంతి వేడుకలు



**తుర్క యంజాల్,అక్టోబర్ 02(శాసన సభ ):** తుర్కయంజాల్ పుర పాలక సంఘం కార్యాలయం లో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె. అమరేందర్ రెడ్డి గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. జాతిపిత మహాత్మా గాంధీ అహింసావాడమే ఆయుధంగా వాడి దేశాన్ని బ్రిటిష్ చెర నుండి విముక్తి కల్పించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, సానిటరీ ఇన్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే

## ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి : మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**దేవరకొండ అక్టోబర్ 02 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చే ఘనమైన నివాళి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీ మహాత్ముడే నన్నారు. సామాజిక రుగ్మతలు లేకుండా దేశం ఆభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి తరం యువత నడవలన్నారు. సత్యం , అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని ఆభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమరులయ్యారన్నారు. అందుకే గాంధీజీని నేటికి ప్రపంచ వ్యాప్తంగా కోలుచుకుంటారన్నారు. వారిని జాతిపితగా కొలుస్తామని ఉద్బోదించారు. సామాజిక మార్పు కోసం ఆయన అహర్నిషలు శ్రమించారని గాంధీచూపిన బాటలో నడవటానికి ప్రతి ఒక్కరూ శాయశక్తుల కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పట్నం మున్సిపాలిటీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో శుభ్రత, పరిశుభ్రతపై స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలలో స్వచ్ఛందంగా పాల్గొని విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రజలు భాగస్వాములు అవుతున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో భారత్ గార్డెన్ బైపాస్ లో మున్సిపల్ ఉద్యోగులతోపాటు వివిధ స్వచ్ఛంద సేవలలో పనిచేసే పెద్దలు పాల్గొని పట్టణంలోని పలుకూడళ్లలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మురుగునీటి కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్ధాలపైన బహిరంగ మలమూత్ర విసర్జనపైన అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛభారత్ దినోత్సవం ప్రజల భాగస్వామ్యంతో వేడుకగా జరగాలని, శ్రమదానాలు కూడా నిర్వహించి ప్రతి ప్రాంతాన్ని శుభ్రపరచాలన్నారు. ప్రతి ఒక్కరితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్ సాగర్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నరసింహ్మా, సెక్రటరీ పండుగ బాలరాజ్, క్యాబినెట్ మెంబర్ కె .వి రమేష్ రాజు, సొసైటీ చైర్మన్ పాండురంగారెడ్డి, చిందం బాలరాజ్, మల్లేష్ యాదవ్, వినోద్ కుమార్, శంకరప్ప, జలమోని రవీందర్, బాలరాజ్ కుర్మ, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సాయి రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి చౌరస్తాలో మహిళలు చెప్పుకోలేని అవస్థలు

- మహిళలు లఘు శంఖ,దీర్ఘ శంఖకు బయటికి వెళ్లలేని పరిస్థితి
- చింతపల్లి చౌరస్తాలో టాయిలెట్లు లేక ప్రయాణికుల ఇక్కట్లు
- కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించాలని డిమాండ్



చిరు వ్యాపారి గుండ్లపల్లి రాములమ్మ





పూలు, పండ్ల వ్యాపారి వాకిటి మాధవి.

**చింతపల్లి, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** శౌచాలయం అనేది మహిళలకు ఆత్మగౌరవంతో సమానం. పనినిమిత్తం బయటకు వచ్చే మహిళలు, యువతులు, బాలికల కోసం రద్దీ ప్రదేశాల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో చింతపల్లి చౌరస్తాలో టాయిలెట్లు, మరుగుదొడ్లు లేక ప్రయాణీకులు నిత్యం ఇబ్బందిపడుతున్నారు. రాష్ట్రంలో రెండవ శిరిడీగా పేరుందిన చింతపల్లి సాయిబాబా సన్నిధికి నిత్యం వందల సంఖ్యలో, పండుగ లు, ప్రత్యేక రోజుల్లో వేలసంఖ్యలో భక్తులు వస్తుంటారు. స్థానికంగా మార్కెట్ యార్డు ఉండడం వల్ల రైతులు, చిరువ్యాపారులు, పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నాగార్జునసాగర్, మీదుగా కొండమల్లేపల్లి వయా చింతపల్లి చౌరస్తామీదుగా భాగ్యనగరానికి ఈ చౌరస్తా నుంచే రాకపోకలు సాగించవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే చింతపల్లి చౌరస్తాలోనిత్యం ప్రయాణికుల రద్దీ ఉంటుంది కనుక టాయిలెట్లు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు చెప్పుకోలేక ఇబ్బందిప డుతున్నారు. తప్పని సరి పరిస్థితుల్లో మహిళలు ముళ్లపొదల చాటుకు వెళ్తున్నారు. చింతపల్లి సాయినాథున్ని దర్శించుకునేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖులు, ప్రజాప్రతినిధు లు వస్తుంటారు. వీరందరినీ దృష్టిలో ఉంచుకుని చౌర స్తాలో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మించాలని, సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు, పలువురు స్థానికులు కోరున్నారు.

బయటికి వెళ్లలేని పరిస్థితి మండల పరిధిలోని పలు గ్రామాల నుండి నిత్యం ఇ క్కడికి వచ్చి పూలు,పళ్లు, కూరగాయలు, నిత్యవసర సరుకులు, తదితర సామాగ్రిని అమ్ముకొని సాయంత్రం తిరిగి ఇంటికి వెళ్తుంటాం. ప్రతి ఒక్కరికి దేహబాధ తప్పనిసరి కనుక మొదటి నుంచి ఇక్కడ మూ త్రశాలలు, మరుగుదొడ్లు లేవు. బయటకు వెళ్లాలంటే భయమేస్తున్న పరిస్థితి. కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మి స్తే ప్రయాణికులకు, చిరు వ్యాపారులకు బాగుంటుంది.

చిరు వ్యాపారి గుండ్లపల్లి రాములమ్మ. చింతపల్లి

ఉదయం నుండి సాయంత్రం వరకు వ్యాపారాలు కొనసాగించే మాకు ప్రతినిత్యం వివిధ పనులపైన మండల కేంద్రానికి వచ్చే మహిళలు, యువతులు,బాలికలు, వృద్ధులు మూత్రశాలలు మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నాం సంబంధిత అధికారులు ఈవిషయాన్ని ఒకసారి పరిశీలించాలి సమస్యను పరిష్కరించాలి.

**పూలు,పండ్ల వ్యాపారి వాకిటి మాధవి చింతపల్లి**

చాలా సంవత్సరాల నుండి ఈటాయిలెట్ల సమస్య ఇలాగే కొనసాగుతోంది. ఈ సమస్యను స్వచ్ఛంద సంస్థలు గాని, అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలు గానిదృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ శౌచాలయం నిర్మించి పుణ్యం కట్టుకోవాలని చింతపల్లి మండల ప్రజలు కోరుతున్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

## - కురుపాటి గణేష్



**చండూరు,అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్ బుధవారం మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా మునుగోడు నియోజకవర్గ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం గత పాలకుల చేతిలో వెనుకబడ్డ ప్రాంతం మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవిఇస్తే ఎంతోఅభివృద్ధి చెంది చర్లగూడెం ప్రాజెక్ట్, కిష్టరాంపల్లి ప్రాజెక్టు, డిండి, దేవరకొండ, మునుగోడు ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రైతుల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు.

# కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన చండూరు మున్సిపల్ చైర్ పర్సన్ తోకల వెంకన్న



**చండూర్, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ,మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన చండూర్ మున్సిపల్ ఛైర్ పర్సన్ తోకల వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్ , గుంటి వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు.

# మాడుగుల పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి వేడుకలు

**- గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాడుగుల పోలీసులు.**

**మాడుగుల, అక్టోబర్ 2 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం మహాత్ముడి కి ఇచ్చేబహుమతి అని మాడుగుల సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా మాడుగుల పోలీస్ స్టేషన్ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ మహాత్మాగాంధీ అడుగుజాడలలో నేటి యువతరం నడవాలని, అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి జాతిపిత గాంధీమహాత్ముడని అన్నారు.సామాజిక రుగ్మతలు లేకుండా దేశం అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నేటి తరం యువత నడవలన్నారు.సత్యం , అహింసా, ధర్మం, మార్గాలలో నడిచిన బాపూజీ కుల, మతవర్గ విభేదాలు లేని అభివృద్ధి చెందిన భారతదేశాన్ని కలలు కనటమే కాకుండా అందుకు కృషి చేస్తూ అమ-రులయ్యారన్నారు. అందుకే గాంధీజీని నేటికి ప్రపంచ వ్యాప్తంగా జాతిపితగా కొలుస్తామని ఉద్బోధించారు. సామాజిక మార్పు కోసం ఆయన అహర్నిషలు శ్రమించారని గాంధీచూపిన బాటలో నడవటానికి ప్రతి ఒక్కరూ శాయశక్తులా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ రాజప్ప, కానిస్టేబుళ్ళు స్వామి,రాజేందర్,నాగరాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



శాసనసభ
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
కేంద్ర ప్రభుత్వంచే గుర్తించబడిన తెలంగాణ శాసనసభ
తెలుగు దిన పత్రికలో ఈ ప్రాంతాల్లో వార్తలు
సేకరించడానికి విలేకరులు కావలెను.
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు
నల్గొండ జిల్లాలో ఖాళీగా ఉన్న డేట్ లైన్లు
నల్గొండ జిల్లా: చందంపేట, డిండి, పి.ఏ.పల్లి, నాంపల్లి, మర్రిగూడ, గుర్రంపోడు, చండూర్, మునుగోడు, హాలియా, పెదవూర, నిడుమనూరు, నల్గొండ, కనగల్, మిర్యాలగూడ, త్రిపురారం, కట్టంగూర్, తిప్పర్తి, నకిరేకల్ తదితర ప్రాంతలలో పనిచేయుటకు ఆసక్తిగల వారు క్రింది ఫోన్ నంబర్లకు సంప్రదించండి.
తెలంగాణ శాసనసభ దినపత్రిక నెట్వర్క్ ఇంచార్జ్ వెంకటేశ్
సెల్: 9949360937,9100900931